క్లుప్తంగా

ప్రతిభా పురస్కారాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఆదివారం టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. 15 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున నగదు, మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కంబగిరి రావు, వీహెచ్‌పీ నాయకుడు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవగ్రహ పూజ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం లోకకల్యాణార్థం ఘనంగా నవగ్రహ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున ఆలయంలోని దేవతామూర్తులను విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నవగ్రహాలకు అభిషేకాలు చేసి మంగళహారతి ఇచ్చారు. ఈ నవగ్రహ శాంతి పూజా కార్యక్రమం మే 5వ తేదీ వరకు జరుగనుంది. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.

ఎంపీ సతీమణి సమతారెడ్డి ప్రచారం

ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని ఎంపీ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్ నగర్, మహేంద్ర నగర్, గోపిరైస్‌మిల్లు రోడ్డు, దొరసానిపల్లె రోడ్డు, చెత్తకొట్టాల, వైఎంఆర్ కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటా తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్ పేదల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను అమలు చేశారని, అందరికీ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో దివ్యా రెడ్డి, శ్వేతారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు గంజికుంట ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాచమల్లు కుమార్తె ప్రచారం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కుమార్తె పల్లవి మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో గడపగడపకు మేలు జరిగిందని ఆమె ప్రజలకు వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి బాలకృష్ణ, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, గుమ్మళ్ల పద్మావతి, పార్వతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చెన్నమరాజుపల్లెలో..

ప్రొద్దుటూరు మండల పరిధిలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నశ్యం శ్రీనివాసులు, ఓబన్న, శ్రీను, రవి, లాజర్, రమణారెడ్డి, నాగాయపల్లె షరీఫ్, ఆటో నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



రాజుపాళెం సమీపంలోని కేసీ చాపాడు కాలువలో పారుతున్న నీరు

రాజుపాళెం.. రాజభోగం

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

అభివృద్ధి పనుల వివరాలు	
గ్రామ సచివాలయాలు	11
రైతు భరోసా కేంద్రాలు	7
విలేజ్ క్లీనిక్‌లు	7
కాజ్‌వేలు	2
సీసీ రోడ్లు	45
జగనన్న పక్కా ఇళ్లు	562

ప్రగతి పరుగులెత్తింది.
సంక్షేమం వెల్లివిరిసింది.
పేదల సొంతింటి కల నెరవేరింది.
పొలాలకు సాగునీరు పారింది. పంట పండింది.
ఉన్న ఊర్లోనే సచివాలయం కొలువు దీరింది.
ఆర్బీకేలు, విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటయ్యాయి.
ఆలయాలు, విద్యాలయాలకు శోభ చేకూరింది.
శిథిలావస్థకు చేరిన భవనాలకు కొత్త వెలుగొచ్చింది.
ఇంటి చెంతనే వైద్యం అందుతోంది.
తాగునీటి సమస్యే లేకుండా పోయింది.
అందమైన రోడ్లు.. డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు.
దీంతో ప్రజలు ఆనందంతో జీవిస్తున్నారు.

రాజుపాళెం : ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాళెం మండలంలో అభివృద్ధి పనులే కాకుండా రైతులకు సాగునీరు అందించడంలో ఈ ప్రభుత్వం ఎనలేని కృషి చేసింది. పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణం, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక, ఆధునికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, సిమెంట్ రోడ్ల నిర్మాణం, వివిధ గ్రామాల్లోని పంట పొలాలకు వెళ్లేందుకు లోలెవెల్ కాజ్‌వేల నిర్మాణాలకు నిధులు అందించడం జరిగింది.



కొట్టాల గ్రామానికి వేసిన తారురోడ్డు

కరువు రైతును గట్టెక్కించింది

ఈ ఏడాది సకాలంలో వర్షాలు రాకపోవడంతో ప్రభుత్వం కేసీ చాపాడు కాలువకు నీటిని ఇచ్చి ఆదుకుంది. చాపాడు కేసీ కాలువ ఆయకట్టు పరిధిలో రాజుపాళెం మండలంలో విస్తారంగా పంట పొలాలు ఉన్నాయి. మైలవరం కాలువ ద్వారా కేసీ కాలువ పరిధిలో కూడా కొంతమేర సాగునీరు రైతులను ఆదుకుంది. ఈ నీటి ద్వారా మినుము, పెసర, పత్తి, మిరప, వరి, శనగ, కొర్ర, నువ్వు, కుసుమ పంటలను రైతులు సాగు చేసుకున్నారు. చాలా మంది రైతులు సాగునీటి ద్వారా ప్రయోజనం పొందగలిగారు.

సంజీవరాయస్వామి ఆలయానికి నిధులు



వెల్లాలలోని ఆలయాల గాలి గోపురం

రాజుపాళెం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాల శ్రీసంజీవరాయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయ ధర్మాదాయ శాఖ ద్వారా రూ.3.55 కోట్లు ఫేస్1 సీజీఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఈ ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. స్వామి బాలాలయ పూజలు కూడా చేశారు. అలాగే టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా వెలవలి, అర్కటవేముల ఎస్సీ కాలనీలలో రామాలయం నిర్మాణానికి ఒక్కో ఆలయానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో ఆలయ నిర్మాణాలు పూర్తి అయ్యాయి.

కాజ్‌వే నిర్మాణాలకు మహర్దశ

వర్షకాలంలో పంట పొలాలకు వెళ్లాలంటే సోమాపురం రైతులు అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. వారి పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపటింది. మడువంకపై కాజ్ వే నిర్మాణానికి రూ.60 లక్షలు, అర్కటవేములలో వద్దిమాను రహదారిలో పంట పొలాలకు వెళ్లే రహదారి గ్రామం నుంచి రాకపోకలకు ఇబ్బంది లేకుండా కాజ్ వే నిర్మాణానికి రూ.52 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది.

ఆర్బీకేల ద్వారా..

రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండే విధంగా ప్రతి సచివాలయానికి అనుసంధానంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఒక్కొక్క ఆర్బీకే (రైతు భరోసా కేంద్రం) నిర్మాణానికి రూ.23.94 లక్షల చొప్పున ఖర్చు చేశారు. గత ప్రభుత్వ పాలనలో విత్తనాలు, ఎరువులు కావాలంటే ఎన్నో వ్యయ ప్రయాసాలకు లోనై ఇబ్బందులు పడేవారమని రైతన్నలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వంలో ఈ సమస్యలకు చెక్ పడిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాలువల్లో పూడికతీత పనులు



వెంగళాయపల్లె గ్రామం వద్ద మైలవరం కాలువలో పరుగులు పెడుతున్న నీరు

ఎండిపోతున్న పంటలకు సకాలంలో సాగునీరు అందించేందుకు శరవేగంగా కాలువల్లో పూడికతీత పనులు జరిగాయి. మైలవరం రిజర్వాయర్ పరిధిలోని దక్షిణ, ఉత్తర కాలువల్లో గత కొన్నేళ్లుగా పేరుకు పోయిన పూడిక తొలగించక పోవడంతో రైతులు సాగునీరు అందుకోవాలంటే ఇబ్బందులు పడుతూ వచ్చారు. రైతుల విజ్ఞప్తి మేరకు మండల పూడికతీత పనులకు ప్రత్యేకంగా నిధులు కలెక్టర్ మంజూరు చేశారు. ఆ నిధులతో కాలువల్లో ఉన్న మట్టి, జమ్ము, కంపచెట్లను తొలగించి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించారు. వెలవలి, టంగుటూరు బ్రాంచ్ కెనాల్‌లో ఈ నిధులతో పనులు జరగడంతో అనుకున్న మేర సాగునీరు అందింది.

ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించింది

మండలంలోని చివర్లో ఉన్న ఆ గ్రామానికి వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు అగచాట్లు పడుతూ వచ్చారు. కొట్టాల గ్రామ ప్రజల నిరీక్షణ ఈ ప్రభుత్వ హయాంలో నెరవేరింది. ఆ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు అధికారులు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం చక్కటి రహదారి నిర్మాణం జరగడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కల సాకారం అయిందని చాటి చెబుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు పైగా వచ్చిన నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేశారు.

ఇంటి వద్దే పశువులకు చికిత్స



రైతు ఇంటి వద్దనే పశువుకు చికిత్సలు అందిస్తున్న పశువైద్యాధికారులు

పశువుల చికిత్స కోసం సంచార పశు వైద్య వాహనాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏదైనా పశువు రోగం బారిన పడితే వాటి ఇంటి వద్దకే సంచార వాహనంలో వచ్చి వైద్యం చేస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం ఈ వాహనంలోనే సమీపంలోని గోపవరం వద్ద ఉన్న పశువైద్య కళాశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

అమ్మ ఒడితో ఎంతో మేలు



రాష్ట్రంలో సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అయ్యాక చదువుతున్న విద్యార్థులకు అమ్మ ఒడి పథకం కింద డబ్బు ఇవ్వడంతో ఎంతో మేలు కలిగింది. ఈ డబ్బు ఉన్నత చదువులు చదివేందుకు ఎంతో తోడ్పాటు ఇస్తోంది. నా కుమార్తె సాత్రి కవిత ప్రొద్దుటూరులోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. అమ్మ ఒడి కింద ఇప్పటికి నాలుగు సార్లు డబ్బులు తీసుకున్నా.

– సాత్రి విజయమ్మ, గాదెగూడూరు గ్రామం, రాజుపాళెం మండలం

అన్ని హంగులతో సచివాలయ భవనాలు



రాజుపాళెంలోని గ్రామ సచివాలయం

గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు పరిపాలన అందే విధంగా సచివాలయ భవనాలు జగనన్న ప్రభుత్వంలో రూపుదిద్దుకున్నాయి. ఈ సచివాలయం నుంచి ప్రజలకు కావాల్సిన సేవలు పొందుతున్నారు. ఒక్కో సచివాలయానికి రూ.43.60 లక్షలు ఖర్చు చేశారు. మండల వ్యాప్తంగా 11 సచివాలయాలు మంజూరు కాగా ఆరు ప్రారంభం కాగా మిగతా ఐదు చివరి దశలో ఉన్నాయి. అలాగే ప్రజల వైద్య సదుపాయాల కోసం విలేజ్ క్లీనిక్ భవనాలు కూడా రూపుదిద్దుకున్నాయి. మండల వ్యాప్తంగా ఏడు భవనాలు మంజూరు కాగా చివరి దశలో పనులు జరుగుతున్నాయి. ఒక్కో భవనానికి రూ.20.80 లక్షలు ఖర్చు చేస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునికీకరణ



రాజుపాళెంలో రూపుదిద్దుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూపురేఖలు మారి పోయాయి. ఉన్న భవనాలకు మెరుగులు దిద్ది రంగులు వేయించారు. దీంతో చక్కగా, పరిశుభ్రంగా మారిపోయింది. సుమారు రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామ పంచాయతీల్లోనే ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ప్రతి ఇంటిని సర్వే చేయించి ప్రజల ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడే వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందజేశారు.

నెరవేరిన సొంతింటి కల



జగనన్న కాలనీలో అందంగా రూపుదిద్దుకున్న ఇళ్లు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పేదల సొంతింటి కల నెరవేరింది. గ్రామాల్లో జగనన్న లేఅవుట్ కాలనీల్లో ఇళ్లు నిర్మించారు. ప్రజల కోసం విద్యుత్ సరఫరా సౌకర్యం, తాగునీటి కనెక్షన్‌లు ఏర్పాటు చేశారు. మండలంలో 562 జగనన్న పక్కా గృహాలు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు ఇవ్వాల్సిన నిధులు వెంటనే వారి ఖాతాల్లో జమైంది.

వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజారిటీ రావాలి

ప్రొద్దుటూరు : ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ రావడానికి అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. ఇటీవల టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దశెట్టిపల్లె గ్రామంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి ఇంటికి ఆదివారం వారు వెళ్లారు. ముందుగా మాజీ సర్పంచ్ బయపురెడ్డి పార్వతమ్మ ఇంటికి వెళ్లిన ఇరువురు నేతలు అక్కడి నుంచి విజయభాస్కర్‌రెడ్డికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వర్గీయులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చుట్టుపక్కల గ్రామాల్లో పార్టీకి మంచి మెజారిటీ తెప్పించడానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని ఏ సహాయం కావాలన్నా తమను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, కొత్తపేట జయరామిరెడ్డి, కల్లూరు నాగమునిరెడ్డి, గోపిరెడ్డి రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.



బండి విజయభాస్కర్‌రెడ్డితో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

పార్టీలో చేరిన నాయకులు

ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేల సమక్షంలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. శంకరాపురం గ్రామానికి చెందిన బోడెల మల్లికార్జునరెడ్డి, కొట్టాల కృష్ణారెడ్డి, తల్లపురెడ్డి నరసింహారెడ్డి, కొత్తమిద్దె వెంకటసుబ్బారెడ్డిలకు ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డిలు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే రాచమల్లుకు వెన్నపూస సంఘీభావం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఆదివారం వెన్నపూస రవీందర్‌రెడ్డి కలిసి సన్మానించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు ఎం.హనుమంతరెడ్డి, వెంకట్, కుమారస్వామిరెడ్డి, రాయపురెడ్డి పాల్గొన్నారు.

మారిన ప్రొద్దుటూరు రూపు రేఖలు

ప్రొద్దుటూరు క్రైం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరు రూపు రేఖలు మారి పోయాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఐఎంఏ హాల్‌లో ఆదివారం సాయంత్రం వైద్యులతో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నది తెలిసిన విషయమేనని తెలిపారు. ఇరువురి అభ్యర్థిత్వాలను బలపరుస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. 2014 నుంచి 2014 వరకు టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో నాడు ప్రొద్దుటూరు ఇన్‌చార్జిగా ఉన్న వరదరాజులరెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రొద్దుటూరు అభివృద్ధికి రూ.1 కోటి నిధులు తెచ్చి ఉన్నా ఈ ఎన్నికల్లో పోటీ చేయబోనని, విత్‌డ్రా చేసుకుంటానని చెప్పారు. కరోనా కష్టకాలంలో ఆయన ఏ ఒక్కరికీ సహాయపడలేదని, ప్రజలను గాలికి వదిలేశాడన్నారు. అయితే తాము మాత్రం పూర్తిగా ప్రజలకు సాయపడ్డామని తెలిపారు. ఈ క్రమంలో తనకు కరోనా సోకి మరణం అంచుల వరకు వెళ్లినట్లు తెలిపారు. విజ్ఞులైన వైద్యులు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. 2024లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీ తీసుకొస్తానని, క్రీడాకారులకు స్టేడియం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఆడిటోరియం, మూతపడిన పాలకేంద్రం తెరవడంతోపాటు కొర్రపాడు రోడ్డును అత్యంత సుందరంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జీవీజీ మహేష్, కార్యదర్శి డాక్టర్ హరీష్ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

ప్రతి ఎలక్ట్రీషియన్ స్టార్ క్యాంపెయినర్‌గా పని చేయాలి

ప్రతి ఎలక్ట్రీషియన్ స్టార్ క్యాంపెయినర్ పని చేయాలని ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పల్లె రఘురామిరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి నిర్వహించిన అసోసియేషన్ 16వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొద్దుటూరులో 1000 మందికి పైగా ఎలక్ట్రీషియన్లు, ఏసీ మెకానిక్‌లు ఉన్నారన్నారు. వీరంతా స్టార్ క్యాంపెయినర్స్‌గా పని చేసి బంపర్ మెజారిటీతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మారుతిప్రసాద్, ఎలక్ట్రీషియన్లు, ఏసీ మెకానిక్‌లు పాల్గొన్నారు.

జగన్ హామీ ఇస్తే చేస్తాడు అంతే..

జమ్మలమడుగు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు హామీ ఇస్తే తప్పనిసరిగా అమలు చేస్తారని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 12వ వార్డులో మునిసిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఏవీ అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పుడు మోసపూరిత వాగ్దానాలతో మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను 'ఫ్యాన్' గుర్తుపై తమ అమూల్యమైన రెండు ఓట్లను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు హృషికేశవరెడ్డి, మార్బుల్ శ్రీను, కౌన్సిలర్లు పాచిరెడ్డి, ముల్లా జానీ, ఫయాజ్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ అగస్టీన్, వెంకటరెడ్డి, ఈశ్వరరెడ్డి, కత్తి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ అవకాశం ఇవ్వాలి

జమ్మలమడుగు రూరల్ : సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించాలని మునిసిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి శింగరయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, మార్బుల్ శ్రీను, బడిగించల చంద్రమౌళి, యోబు, వేణు, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

పెద్దముడియం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని, వాటిని ప్రజలు గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నపురెడ్డి శివారెడ్డి, గిరిధర్‌రెడ్డి కోరారు. మండలంలోని పెద్దముడియం గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్టారెడ్డి, సి.ఈశ్వరరెడ్డి, సి.విశ్వనాథరెడ్డి, గ్యాస్ శివారెడ్డి, అంజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివరామిరెడ్డి, నసరుద్దీన్, కె.నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : మహిళకు నమస్కరించి, ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి

ముద్దనూరు : పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి ఆదరించాలని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కోరారు. మండలంలోని యామవరం, ఒంటిగారిపల్లె గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాలమునిస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, గోపాలకృష్ణ, భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామాంజులరెడ్డి, కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి కృషి

కొండాపురం : పేదల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్‌లు పేర్కొన్నారు. మండలంలోని రామిరెడ్డిపల్లె, బ్రాహ్మణపల్లె, నేదరపేట, జోగాపురం, వెంకటాపురం గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎం. బ్రహ్మానందారెడ్డి, రామసుబ్బారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మునిరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, నిర్మలానందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముద్దనూరు : ఇంటింటి ప్రచారంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి



పెద్దముడియం : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పొన్నపురెడ్డి శివారెడ్డి

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎర్రగుంట్లలో ఎమ్మెల్యే..

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో ఎంవైఆర్ లాడ్జీ వద్ద నుంచి సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మున్సిపల్ చైర్మన్, పట్టణ పార్టీ కన్వీనర్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

బి.కోడూరు : మండలంలోని మేకవారిపల్లె గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. బద్వేలులోని బంగారు శీనయ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ గానుగపెంట రాహుల్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి మెరుగైన వైద్యం కోసం మండలంలో ఇంకా వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న చెన్నయ్య

కలసపాడు : మండలంలోని గంగాయపల్లె గ్రామానికి చెందిన ముట్టే పాములేటి కుమారుడు ముట్టే చెన్నయ్య ఆదివారం రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి అభివృద్ధికి రూ.50 వేలు విరాళంగా అందించినట్లు చర్చి ఫాదర్ కొత్తపల్లి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా చెన్నయ్యను పీపీసీ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగిలిరాయప్ప, మార్క్, రాజన్న, సామేలు, రెడ్డిపల్లి ఉపదేశి, జార్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరించాలి

కడప కల్చరల్: ప్రతి వ్యక్తి శాంతియుత వాతావరణంలో జీవిస్తూ దైవమార్గాన్ని అనుసరించాలని ప్రసంగీకులు పాస్టర్ గోర్ల ప్రసన్నకుమార్ తెలిపారు. స్థానిక మాసాపేట కొత్త కొట్టాలులోని ఎలీము ప్రార్థనా మందిరంలో పాస్టర్ దాసరి సుధాకర్, పాస్టరమ్మ సువర్ణమ్మల ఆధ్వర్యంలో ఆదివారం ఒక రోజు ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆదర్శమైన జీవితాన్ని గడిపేందుకు కృషి చేయాలని సూచించారు.



గోపవరంలో ఏర్పాటు చేసిన సెంచురీ పానెల్స్ పరిశ్రమ

కరువు నేల వికసించిన వేళ

కరువు కాటకాలతో అల్లాడిన ప్రాంతం. ఉన్న ఊరులో పనులు చేసుకుందామంటే ఉపాధి లేదు. పంటలు లేవు. చేసేదేమీ లేక పిల్లాపాపలతో కలిసి మూటముల్లె సర్దుకుని ఇతర ప్రాంతాలకు వలసబాట పట్టిన రోజులు ఉన్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోపవరం మండలం రూపు రేఖలు మారిపోయాయి. బ్రహ్మంసాగర్ నుంచి తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా మండలంలోని అన్ని చెరువులకు సాగునీరు అందిస్తున్నారు. బోర్ల నుంచి పాతాళ గంగమ్మ ఉబికివస్తోంది. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో వలసలు తగ్గాయి. పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయి.

అభివృద్ధిలో పరుగులు పెడుతున్న గోపవరం

- రూ.1600 కోట్లతో సెంచురీ పానెల్స్ పరిశ్రమ ఏర్పాటు
- రూ.5.50 కోట్లతో రోడ్ల నిర్మాణం
- రూ.15 కోట్లతో నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

గోపవరం : బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ ఎలాంటి సాగునీటి వనరులు లేవు. కేవలం వర్షాధారంపైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేసుకునేవారు. అధిక శాతం మంది బతుకుదెరువు కోసం గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లేవారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అభివృద్ధిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఒక్కసారిగా రూపురేఖలు మారిపోయాయి. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పరుగులు పెడుతోంది.

బ్రహ్మంసాగర్ ద్వారా సాగునీరు

వర్షాధారంపైనే పంటలు సాగు చేసుకునే రైతాంగానికి 2019 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రహ్మంసాగర్ ద్వారా సాగునీరు అందిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఏటా బ్రహ్మంసాగర్ నుంచి తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా మండలంలోని అన్ని చెరువులకు సాగునీరు అందిస్తుండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారు.

నాడు–నేడు ద్వారా రూపురేఖలు మారిన పాఠశాలలు



గోపవరం ప్రాథమిక పాఠశాల

మండల వ్యాప్తంగా 58 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా నాడు–నేడు ద్వారా మొదట, రెండవ విడతల్లో 41 పాఠశాలలను రూ.15 కోట్లతో అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లిష్ మీడియం కూడా ప్రవేశపెట్టడం జరిగింది. దీంతో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తుండటంతో తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.

రూ.12 లక్షలతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి

శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.12 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. గతంలో ప్రభుత్వాసుపత్రికి రోగులు వెళ్లాలంటే సరైన వసతులు లేక భయపడేవారు. ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలో అన్నిరకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉండటంతో పాటు డాక్టర్లను నియమించారు. దీంతో ప్రభుత్వాసుపత్రి రూపురేఖలే మారిపోయాయి.

రెవెన్యూ కార్యాలయానికి మెరుగులు

వర్షం వస్తేనే రెవెన్యూ కార్యాలయం తడిసి ముద్దయ్యేది. స్లాబు పెచ్చులు ఊడి పడుతుండటంతో సిబ్బంది పని చేయాలంటేనే భయాందోళనకు గురయ్యేవారు. ఇలాంటి పరిస్థితుల్లో రూ.10 లక్షలు ఖర్చు చేసి రెవెన్యూ కార్యాలయాన్ని అభివృద్ధి చేశారు.

రోడ్లకు మహర్దశ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మండలంలోని అన్ని రోడ్లకు మహర్దశ పట్టుకుంది. శ్రీనివాసపురం జాతీయ రహదారి నుంచి సంగసముద్రం వరకు రూ.2 కోట్లతో బీటీ రోడ్డుతో పాటు సిమెంటు రోడ్డు నిర్మించారు. మరో రూ.2 కోట్లతో రాచాయపేట నుంచి బుచ్చనపల్లె వరకు రింగ్‌రోడ్డు, మరో రూ.1.50 కోట్లతో వివిధ గ్రామాల్లో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేశారు.

ప్రజల వద్దకే పాలన



గోపవరం సచివాలయం

అన్ని గ్రామ పంచాయతీల్లో సచివాలయాలు ఏర్పాటు చేయడంతో ప్రజల వద్దకే పాలన ప్రభుత్వం అందజేస్తుంది. గతంలో ఏ చిన్న అవసరం అయినా మండల కేంద్రాలకు వెళ్లేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా ఎలాంటి సమస్య ఉన్నా సచివాలయాలకు వెళ్లి పరిష్కరించుకుంటున్నారు.

సెంచురీ పానెల్స్ పరిశ్రమ ఏర్పాటుతో మహర్దశ

వెనుకబడిన ప్రాంతమైన గోపవరంలో పరిశ్రమ వస్తుందని ఎవరూ కలలో కూడా ఊహించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి రూ.1,600 కోట్లతో మండలం నడిబొడ్డున జాతీయ రహదారి పక్కనే సెంచురీ పానెల్స్ పరిశ్రమను ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా ఈ ప్రాంతానికి మహర్దశ పట్టుకుంది. 2,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. పరిశ్రమ ఏర్పాటు వలన లక్షల్లో ఉన్న భూములు కోట్ల రూపాయలు పలుకుతున్నాయి. అంతేకాకుండా జామాయిల్ సాగు చేసే మెట్ట ప్రాంత రైతులకు పరిశ్రమ కల్పతరువుగా మారింది.

ఆర్బీకేల ద్వారా రైతులకు మరింత సేవలు



గోపవరంలో ఏర్పాటు చేసిన ఆర్బీకే కేంద్రం

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు మరింత మేలు జరుగుతుంది. విత్తన సరఫరా నుంచి పంట కొనుగోలు వరకు ప్రభుత్వమే సహకరిస్తుండటంతో రైతులకు ఎలాంటి సమస్య లేకుండా పోయింది. అంతేకాకుండా ఏ సీజన్‌లో ఏయే పంటలు సాగు చేయాలో ఆర్బీకేల ద్వారా రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.



గోపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



బేతాయపల్లె విలేజ్ క్లినిక్

ఇంటి వద్దకే వైద్యం

ఇంటి వద్దకే వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని గ్రామ సచివాలయాల వద్ద విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో అందరికి వైద్యం అందుతోంది.

అ'పూర్వ' కలయిక



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బద్వేలు అర్బన్ : మూడు దశబ్దాలకు పైబడిన అనుబంధం వారిది. ఎప్పుడో చిన్నప్పుడు కలిసి చదువుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహితులంతా కలుసుకుని తమ జ్ఞాపకాలను పంచుకోవాలనుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులంతా ఆదివారం కలుసుకుని చదువుకునే రోజుల్లో చేసిన అల్లరిని గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా, ఆనందంగా గడిపారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని రాఘవేంద్ర గ్రాండ్‌లో బీసీఎస్ఆర్ జూనియర్ కళాశాల 1993–95 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు కలుసుకుని ఉల్లాసంగా గడిపారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో వాసుదేవగుప్త, సూర్యనారాయణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామాంజనేయరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాదిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, మల్లికార్జున గుప్తా తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గ లేటిపల్లి – కొత్తపేట సరిహద్దున వెలసిన గంగమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే భక్తులు చన్నీటి స్నానాన్ని ఆచరించి, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో అలంకరించగా భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పచ్చని చెట్ల మధ్య విందు భోజనాలను ఆరగించారు. ఆలయ ఆవరణలోని సాయిబాబా, వైద్య నాథీశ్వరుడు, అక్కదేవతలు, నవగ్రహాలు, వీరభద్రుడు, ఆంజనేయస్వామిలకు పూజలు నిర్వహించారు.

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

కడప కల్చరల్ : కడప నగరం ఎన్జీఓ కాలనీలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి అష్టబంధన మహా కుంభాభిషేక సంప్రోక్షణ అనంతరం నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగిందన్నారు. ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం, అనంతరం అన్నదానం, సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ సీతారామయ్య పాల్గొన్నారు.

ముద్దల పండుగలో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి

చింతకొమ్మదిన్నె : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముద్దల పండుగలో ఎంపీ అవినాష్ రెడ్డితోపాటు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మరు

మైదుకూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మరని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. 2014 ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ ఆయన నెరవేర్చలేదని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో మైదుకూరు నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.1865 కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రూ.40 లక్షలతో సచివాలయం, రూ.18 లక్షలతో వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రూ.21లక్షలతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించామని పేర్కొన్నారు. ఆర్‌బీకేలలో వ్యవసాయ సహాయకులను, విలేజ్ క్లినిక్‌లో వైద్య సిబ్బంది, ఉచిత మందులను ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసిందని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వస్తే పేదలకు మూడు సెంట్లు స్థలం ఇస్తామన్న చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక సెంట్ స్థలం కూడా ఇవ్వకుండా మోసం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టగానే ఇల్లు లేని నిరుపేదలకు 33 లక్షల ఇళ్ల స్థలాలను, 22 లక్షల పక్కా ఇళ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. నాడు–నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్చారని కొనియాడారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని చెప్పి ఐదేళ్లపాటు ఏడాదికి రూ.13,500 ఇచ్చారన్నారు. ఇప్పుడు మొత్తాన్ని రూ.16వేలకు పెంచి రూ.80వేలు ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఖరీఫ్‌లో పంటలు నష్టపోతే రబీకల్లా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నారని, దెబ్బతిన్న పంటలకు పంటల బీమా కింద ఇన్సూరెన్స్ చెల్లిస్తున్నారని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గంలోనే ఐదేళ్లలో రూ.126 కోట్లు బీమా సొమ్ము రైతులకు అందిందని చెప్పారు.

జగన్ మేనిఫెస్టోలో చెబితే చేసి చూపుతారు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఏమి చెప్పినా అది కచ్చితంగా అమలు చేస్తారని రఘురామిరెడ్డి అన్నారు. మేనిఫెస్టోను వైఎస్ జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి అందజేస్తామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలిపించండి

ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు వైఎస్ మధుర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన పట్టణంలోని 8వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని స్టేట్ బ్యాంకు వీధి, శారద స్కూల్ వీధి, మసీదు ఎదురు వీధి, పాత సాయిబాబా గుడి



చాపాడు: ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని మహిళను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రాంతాల్లో మధుర్ రెడ్డి ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ ప్రభుత్వ సలహాదారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, కోఆప్షన్ సభ్యులు దండు సుబ్బయ్య, ట్రాక్టర్ గౌస్, పాలూరు భారతి, మహబూబ్‌చాన్, షౌకత్, గోశెట్ట రామచంద్ర, గౌస్, కరిడి రమణమూర్తి, సన్న శ్రీనురావు, పఠాన్ చాంద్ బాషా, పాశం సురేష్, విశ్వనాథ ఆచారి, ఎద్దుల బండి షరీఫ్, షబ్బీర్, మామిళ్లపల్లె దస్తగిరి, షాషా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

మండలంలోని వనిపెంటకు చెందిన టీడీపీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు శేషు, వనిపెంట ఎంపీటీసీ ఇర్షాద్ ఆధ్వర్యంలో మైదుకూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఈశ్వరయ్య కుటుంబానికి చెందిన దేరంగుల వెంకటేష్ బాబు, దేరంగుల శ్రీనివాసులు బాబు, తమ్మిశెట్టి సుబ్బరాయుడు, తమ్మిశెట్టి సుమన్‌లకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మూలే నాగిరెడ్డి, అశ్వక్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

చాపాడు : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. మండలంలోని లక్ష్మీపేట, వీరభద్రాపురం గ్రామాలలో మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇదే క్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతరాజు, వైఎస్సార్‌సీపీ



కలశ పూజలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, చంద్ర, శంకర్‌రెడ్డి, జయరాజు, జయరామిరెడ్డి, సీపీ సుబ్బారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, పల్లవోలు ప్రసాద్, రమణయ్య, జయసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

రామాలయ ప్రతిష్ట వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే

మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ఠా వేడుకలు రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఆలయంలో సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర శీతల సుబ్బలక్షుమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

బ్రహ్మంగారిమఠం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలోని పెద్దురాజుపల్లె ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లె అశోక్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్‌కు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి. సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సర్పంచ్ అమీర్ బాషా, నాయకులు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, బిజివేముల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

బి.మఠంలో బొమ్ము రామారెడ్డి మనుమళ్లు ఎస్సార్ ప్రసాద్‌రెడ్డి, ఎస్సార్ గోపీనాథ్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బొమ్ము రమణారెడ్డి తనయుడు నాగభూషన్‌రెడ్డి ఏర్పాటు చేసిన పోలేరమ్మ మొక్కు, బంధువుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు

బద్వేలు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన 2024 ఎన్నికల మేనిఫెస్టోతో పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగు పడనున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులోని కోటవీధి, మార్కెట్ వీధి, మంగళవీధిలలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ పరిశీలకులు బంగారుశీనయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు బిజ్జం రాజేశ్వరి, బిజ్జం రమణ, శివయ్య, ఆవుల శ్రీను, దుద్దుకూరు సత్యం, శ్రీనివాస్‌యాదవ్, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, రమేష్‌బాబు, అనిల్, నాగేశ్వర్‌రావు, ఎస్.వి.సుబ్బారావు, ఆడిటర్ శివ, ఎర్రగురు, అంజి, సాంబశివారెడ్డి, ముంతాజ్, రంతుల్లాబాబు, ఉప సర్పంచ్ కుప్పాలరమణ, యువజన విభాగం నాయకులు సునీల్ పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి

అట్లూరు : మరోసారి ఎ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కామసుముద్రం, చిన్న కామసముద్రం, వరదరాజుపల్లి గ్రామాలలో ఆదివారం మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, మద్దిక చిన్న మునిరెడ్డి, సర్పంచ్ ఆర్వీ సుబ్బారెడ్డి, శివచంద్రారెడ్డి, మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డీఎల్డీఏ చైర్మన్ రొండా మాధవరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలమునిరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, పొన్నవోలు బ్రహ్మారెడ్డి, బోవిళ్ల చిన్నసూరారెడ్డి, పెంచల్‌రెడ్డి, రాజారెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, రమణారెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాజవోలు చిన్నసుబ్బారెడ్డి, సగిలి సుబ్బారెడ్డి, సగిలి శ్రీనివాసులురెడ్డి, వీరారెడ్డి, శ్యాంసుందర్, రమణారెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కాలువపల్లె పంచాయతీలోని ఎర్రచిన్నాయపల్లె, ఉప్పవారిపల్లె, లక్కవారిపల్లె



బద్వేలు అర్బన్: కోటవీధిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, మాజీ సర్పంచ్‌లు శ్రీరాములు, సుబ్బారెడ్డి, బాలఓబయ్య, హరికృష్ణారెడ్డి, మల్లేష్, రామిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి



గోపవరం: ప్రచారం చేస్తున్న విశ్వనాథరెడ్డి

గోపవరం : సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాసపురం, బేతాయపల్లె, మీరబ్బుల్లాయపల్లె, అడుసువారిపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాగా అడుసువారిపల్లెలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 మంది యువకులు చేరారు. పార్టీలో చేరిన వారిలో కె.కార్తీక్, డి.చంద్రశేఖర్, బి.శ్రీనివాసులరెడ్డి, బి.వెంకటరెడ్డి, జి.చిన్నయ్య మరో 17 మంది ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి (ఎస్‌పి), కె.వి.రెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, రామచంద్ర, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

అమలు చేసే మ్యానిఫెస్టో జగనన్నది

పోరుమామిళ్ల : జగనన్న రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేయగలిగేలా ఉందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, నృత్యకళల స్టేట్ మెంబర్ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ సీఎం బాషా, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అట్లూరు: ప్రచారంలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

మేనిఫెస్టో వివరించండి

బూత్ కన్వీనర్లు జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపిచ్చారు. ఆదివారం స్థానిక పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించిన పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి. కోడూరు మండలాల బూతు కన్వీనర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, నాలుగు మండలాల చైర్మన్లు, జేసీఎస్ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు పోరుమామిళ్లలో రోడ్ షో

పోరుమామిళ్లలో సోమవారం సాయంత్రం 4 గంటలకు వేణుగోపాలస్వామి ఆలయం నుంచి కమ్మవారిపల్లె వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి తెలిపారు. రోడ్ షోలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, యువనేత దేవసాని ఆదిత్యారెడ్డి పాల్గొంటారని తెలిపారు

బి.కోడూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ప్రజలంతా తిరిగి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కొండంపల్లె, పెద్దుళ్లపల్లె, ఎం.నరసింహాపురం, ఎస్సీకాలనీలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ దావీదు, సర్పంచ్‌లు పీరయ్య, రామసుబ్బారెడ్డి, మునిరెడ్డి, జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనరసారెడ్డి, శేషారెడ్డి, వెంకటసుబ్బయ్య, యోగానందరెడ్డి, ఓబుల్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామక్రిష్ణ, మహేశ్వర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, పోలిరెడ్డి, రామిరెడ్డి, రామలక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఎల్.భాస్కర్‌రెడ్డి, పి.శివారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.